# మేడారం జాతరకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలి

**ఆర్టీసీ కరీంనగర్ ఆర్ ఎం రాజు**

**అగ్ని ధార న్యూస్,( రామగుండం) :** మేడారం జాతరకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ కరీంనగర్ ఆర్ఎం బి.రాజు ఆదేశాలు జారీ చేశారు.మేడారం మహాజాతరను పురస్కరించుకొని మంగళవారం ఆయన గోదావరిఖని డిపోను సందర్శించారు.అనంతరం డిపో సూపర్వైజర్లకు,డ్రైవర్,కండక్టర్,గ్యారేజ్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్ ఎం మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీ నుండి జరగనున్న మహా మేడారం జాతరకు వచ్చు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా రవాణా సౌకర్యాన్ని కల్పించాలని,డిపో ఉద్యోగులంతా అంకితభావంతో పనిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో కరీంనగర్ రీజినల్ డిప్యూటీ మేనేజర్ (ఆపరేషన్) ఎస్.భూపతి రెడ్డి, డిప్యూటీ రీజినల్ మేనేజర్ (మెకానికల్)పి.మల్లేశం,గోదావరిఖని డిపో మేనేజర్ యం.నాగభూషణం,అసిస్టెంట్ మేనేజర్(ట్రాఫిక్) కె.గీతాకృష్ణ, అసిస్టెంట్ ఇంజనీర్ (మెకానికల్) యం.సంధ్యా రాణి,ఎంప్లాయూస్ వెల్ఫేర్ బోర్డు మెంబర్స్ రవీందర్ రెడ్డి, పద్మావతి గౌడ్ పాల్గొన్నారు.




## టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ గా దేరంగుల శేఖర్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి నియోజకవర్గం చారగొండ మండలం చంద్రయన్ పల్లి గ్రామానికి చెందిన న్యాయవాది దేరంగుల శేఖర్ తెలంగాణ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ గా నియమితులయ్యారు. కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ గల కార్యకర్తగా గతంలో ఎన్ ఎస్ యు ఐ ఉస్మానియా యూనివర్సిటీ ప్రెసిడెంట్ గా చేయడం జరిగింది, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి సేవలు అందిస్తున్నారు. ఈ మేరకు టిపిసిసి లీగల్ సెల్,మానవ హక్కుల, ఆర్టి విభాగం చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు.న్యాయవాది దేరంగుల శేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ గల కార్యకర్తగా పనిచేస్తూ చేస్తున్నట్లు తెలిపారు,లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ పదవిని న్యాయం చేస్తానని,నాకు సహకరించిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,ఎంపీ మల్లురవి, సిడబ్ల్యూసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్యగౌడ్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండల కేంద్రంలో మంగళవారము మిరియాల లింగం.అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం స్థానిక కార్యకర్తల ద్వారా తెలుసుకున్న వెల్దండ సర్పంచ్ మట్ట యాదమ్మ, మట్ట వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ యెన్నం. భూపతిరెడ్డి, ఉప సర్పంచ్ ఎర్ర శీను, మిరియాల లింగం, మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలుపుతూ 3000 వేల రూపాయలు అందజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో, గ్రామ వార్డు సభ్యులు రమేష్, గుద్దటి కిష్టాలు, వెల్దండ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మట్ట భరత్ గౌడ్, ఎండి రషీద్, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం లింగరావుపల్లి రామకృష్ణా పురం గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి సహకారంతో తేదీ 07-01-2026 లింగారావుపల్లి లో ఉచిత కంటి పరీక్ష ఉచిత కంటి శస్త్రచికిత్స నిర్వహించడం జరుగుతుంది కావున వృద్ధులు, పిల్లలు, మహిళలు ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

## పెద్ద దగడ గ్రామంలో అంగన్వాడి సెంటర్ లో మాల్ న్యూట్రిషన్ ప్రోగ్రాం

**చిన్నంబావి మండల ఎంపీడీవో సుర్ణ ఆదర్శ్ గౌడ్**
**గ్రామపంచాయతీ సెక్రటరీ రాజబాబు**
**స్కూల్ ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్, అయ్యా**

**అగ్నిధార న్యూస్ చిన్నంబావి మండలం** చిన్నంబావి మండల పరిధిలోని పెద్దగడ గ్రామ పంచాయితీ లో ఎంపీడీవో సుర్ణ ఆదర్శ్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి రాజబాబు, నూతన సర్పంచ్ ఉడతల భాస్కర్, వార్డు మెంబర్లు మరియు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో, ప్రతినెల మొదటి మంగళవారం రోజున నిర్వహించే ప్రోగ్రాంలో భాగంగా ఈరోజు అంగన్వాడి సెంటర్లలో సెవెరే అక్యూట్ మాల్ న్యూట్రిషన్, మాండరేట్ అక్యూట్ మాల్ న్యూట్రిషన్, ప్రోగ్రాంలో భాగంగా ఎంపీడీవో విద్యార్థులకు అందిస్తున్నటు వంటి భోజనం గురించి అడిగి తెలుసుకు న్నారు. అనంతరం అంగన్వాడి సెంటర్లోని పిల్లలకు అందిస్తు న్న పౌష్టిక ఆహారంపై, బరువు తక్కువ పిల్లలు, గర్భిణీలకు, బాలింతలకు ఇస్తున్న ఆహారంపై అడిగి వివరాలు తెలుసుకు న్నారు. అంగన్వాడి సెంటర్ లోని సమస్యలపై ఏమైనా సమస్య లు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, ఆ సమస్యలను పరిశీలన చేసి పరిష్కారం చేసే దిశగా ముందుకు తీసుకు వెళ్తా మని ఈ సందర్భంగా టీచర్లకు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో ఎంపీడీవో సుర్ణ ఆదర్శ్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి రాజబాబు, సర్పంచ్ ఉడతల భాస్కర్, అంగన్వాడి టీచర్ పూజారి లక్ష్మి, ఒకటవ సెంటర్ పేరుమల ఉషారాణి, సెకండ్ సెంటర్ టీచర్, ఏఎన్ఎం సుజాత, ఆశా వర్కర్లు కంటే పావని, దాసరి లక్ష్మి, నిర్మల, వార్డు మెంబర్స్ కొమ్మ ప్రకాష్, కాంగ్రెసు కార్యకర్తలు బొల్లు నరసింహ, మేకల నరేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పంచాయతీ అధికారి నీ సన్మానించిన సర్పంచ్ దంపతులు



**అగ్నిధార న్యూస్ కమన్పూర్** మంగళవారం పెద్దపల్లి జిల్లా కమాన్పూర్ మండలం జూలపల్లి గ్రామ సర్పంచ్ పోలుదాసరివనిత సాయికుమార్ గారు పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య గారీ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది

# ఐక్యత ఫౌండేషన్ ఎల్ఈడి వీధీ లైట్లకు సహకారం


**సర్పంచ్ రజిత దేవయ్య గౌడ్ కి 1,50,000 వేల చెక్కు అందజేత.**

**అగ్నిధారన్యూస్ (కల్వకుర్తి)** మాడ్గుల గ్రామ పంచాయతీలోని వివిధ కాలనీలో వీధి లైట్లు లేక ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు అని రాత్రి పూట ఇళ్లలోకి విషపూరితమైన పాములు రావడంతో ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు అని ఈ విషయం స్థానిక నాయకుల ద్వారా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించిన ఆయన కాంగ్రెస్ పార్టీ అదక్షులు బట్టు కిషన్ రెడ్డి, ఆధ్వర్యంలో మాడ్గుల గ్రామ సర్పంచ్ రజిత దేవయ్య, ఉప సర్పంచ్ సూదిని శరత్ రెడ్డి కి ఐక్యత ఫౌండేషన్ మాడ్గుల ఇంచార్జ్ సూదిని జైపాల్ రెడ్డి ద్వారా 1,50,000 వేల రూపాయలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ,మాడ్గుల మాజీ సర్పంచ్ సూదిని కొండల్ రెడ్డి, మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్య గౌడ్, మాజీ ఎంపీపీ అన్నేపాక జంగయ్య, అమనగల్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పల్లె జంగయ్య గౌడ్, కాంగ్రెస్ నాయకులు సూదిని కోదండ వెంకట్ రెడ్డి, వార్డ్ సభ్యులు మిద్దె రాములు, పర్వతాలు, పులికంటి సైదులు మరి యు గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ అభిమానుల పాలుగోన్నారు.




## నూతన పాలకవర్గానికి సన్మానం

**బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్.**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** మాడ్గుల మండలం జైరాం తండా గ్రామ పంచాయతీ లో జరిగిన సర్పంచ్ ఎన్నికలో బాగంగా స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా పోటీచేసి గెలుపొందిన బాలు నాయక్ ఈ సందర్భంగా హైదరాబాద్ లోని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన సర్పంచ్ బాలు నాయక్,అనంతరం ఆయన అభినందించి శాలువాతో సన్మానించిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్, ఈ కార్యక్రమంలో,మాడ్గుల్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జైపాల్ ,రాజవర్ధన్ రెడ్డి, నాగిళ్ళ సర్పంచ్ సంతోష్ రాజగౌడ్, మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్, రూపా దేవిలాల్ నాయక్, విజేందర్ పవర్ శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన సిద్దిపేట నియోజక వర్గ సర్పంచులకు,ఉప సర్పంచులకు ఆత్మీయ సత్కారం

**ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు, ఎంఎల్సి దేశపతి శ్రీనివాస్, మాజీ ఎంఎల్సి పారుక్ హుస్సేన్.**

**సిద్దిపేట :** నూతనంగా ఎన్నికైన సిద్దిపేట నియోజక వర్గ సర్పంచులకు,ఉప సర్పంచులకు ఆత్మీయ సత్కారం జరిగింది. ముఖ్య అతిథిగా మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు, ఎంఎల్సి దేశపతి శ్రీనివాస్, మాజీ ఎంఎల్సి పారుక్ హుస్సేన్ హజరయ్యారు..ఈ సందర్బంగా హరీష్ రావు మాట్లాడుతుసర్పంచ్ ఎన్నికలు గెలవడం ఛాలెంజ్.. ప్రజల నమ్మకం పొందిన వారిని గెలిపించారునా సర్వ శక్తులు ఉపయోగించి మీకు సహాయ సహకారం అందిస్తా. కేసీఆర్ హయాంలో గ్రామాలను ముత్యంలా తీర్చిదిద్దారు.దేశంలో ఎక్కడ లేని విధంగా కేసీఆర్ ప్రతి గ్రామానికి ట్రాక్టర్, డంప్ యార్డ్, వైకుంఠ ధామం ఏర్పాటు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం రెండేండ్ల నుండి గ్రామాలను మురికి కుపాలగా మార్చారు.కేసీఆర్ హయాంలో దేశంలో అవార్డ్ లు ప్రకటిస్తే తెలంగాణ పేరు ఉంటే, కాంగ్రెస్ ప్రభుత్వం లో అవార్డ్ ల పేరే లేకుండా పోయింది.రెండెండ్ల కాంగ్రెస్ పాలన లో పేరుకుపోయిన చెత్తను తీసే బాధ్యత ప్రస్తుత సర్ంచుల పై పడిందికేసీఆర్ గ్రామాలకు ప్రతినెల డబ్బులు వేశారు.రేవంత్ రెడ్డి గ్రామాలకు నిధులు ఇవ్వాలిగతంలో మనం ప్రతిపక్షంలో ఉండి కూడా అభివృద్ధి చేసుకున్నాం.

# మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చూపిస్తాం

**సోషల్ మీడియా మేకల స్వామి.**

**అగ్నిధారన్యూస్ (కల్వకుర్తి)** తెలంగాణ రాష్ట్రంలో రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధిస్తుందని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి మేకల స్వామి అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారులకు వచ్చిన తర్వాత అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్టు ఆరు గ్యారెంటీలు కొన్ని అమలు చేసినట్టు తెలిపారు.ముఖ్యంగా నిరుపేద కుటుంబాలకు, రైతులకు, మహిళలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని గ్రామీణ ప్రాంతాల్లో ఉండే వారికి ఇందిరమ్మ ఇళ్లు,200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, రైతులకు రుణ మాఫీ ఇలా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గం లోని కల్వకుర్తి ఆమనగల్ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని, మున్సిపాలిటీ ఎన్నికల్లోనూ ఇదే పట్టును కొనసాగించే అవకాశం ఉందని, ముఖ్యంగా నగరాల అభివృద్ధికి, అదేవిధంగా సహా ప్రాంతీయ అభివృద్ధికి ప్రాధాన్యం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మునిసిపల్ ఎన్నికలను కూడా అంతే ప్రాధాన్యంగా తీసుకునే అవకాశం ఉందని, ఇక బిజెపి పార్టీ కల్వకుర్తి ఒక సీటు మాత్రమే గతంలో గెలవడంతో ఈసారి ఒక్క సీటు కూడా రాదని అన్నారు. ఈసారి కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ కల్వకుర్తి మున్సిపాలిటిలో ఘనవిజయం సాధించబోతుందని ధీమా వ్యక్తం చేశారు.



## లక్ష్మీ నరసింహస్వామి కల్యాణోత్సవానికి ఆహ్వానం

**మంత్రి జూపల్లి కృష్ణారావు నీ ఆయన నివాసంలో కలిసిన ఆలయ కమిటీ సభ్యులు.**



**అగ్నిధారన్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో 9,10,11, తేదీలలో జరిగే శ్రీశ్రీశ్రీ వేదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొనాలని రాష్ట్ర పర్యాటక శాఖ మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు నీ మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేసిన వేదాద్రి లక్ష్మీ నరసింహస్వామి ఆలయ ధర్మకర్త జి శ్రీనివాసమూర్తి ఈ కార్యక్రమంలో, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకటరెడ్డి, మాజీ సింగల్ విండో చైర్మన్ అంజయ్య గౌడ్,అశోక్ బాబు, నర్సింలు, ఎం.ఏ. అజీజ్ మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎం.డి ఆరిఫ్ ,తది తరులు పాల్గొన్నారు.

## మనిషి భవిష్యత్తును మార్చే శక్తి ఒక్క విద్యకు మాత్రమే ఉంటుంది

**సర్పంచ్ దోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి నీ సన్మానించిన ఉపాధ్యాయులు**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** మనిషి భవిష్యత్తును మార్చే శక్తి ఒక్క విద్యకు మాత్రమే ఉంటుందని సర్పంచ్ దోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి అన్నారు. తలకొండ పల్లి మండలం పడకల్ గ్రామంలోని జిల్ల పరిషత్ ఉన్నత పాఠశాలలో సందర్శించిన సర్పంచ్ ను ఉపాధ్యాయులు, విద్యార్థులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ,ఎలాంటి హోదా లో లేకున్న గ్రామంలో అనేక సేవా అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని వారు అన్నారు.విద్యార్థి దశ నుంచి ఉన్నత చదువులు చదివి తాను రాజకీయంలోకి అడుగు పెట్టానన్నారు.ప్రజా సేవకు ప్రజలు సర్పంచ్ గా గెలిపించారని తెలిపారు. విద్యార్థి దశ నుంచి క్రమశిక్షణతో లక్ష్యాన్ని ఏర్పరుచుకోవాలని, ఆ దిశగా కష్టపడి ఉన్నత స్థాయిని చేరుకోవాలని ఆకాంక్షించారు. పాఠశాలలోని సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు



